# కరెంట్ అఫైర్స్ రౌండప్

## 2019 (జనవరి - జూన్)

**తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నియామక పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 2019 జనవరి నుంచి జూన్ వరకు ఆర్నెల్ల కరెంట్ అఫైర్స్ అందిస్తున్నాం.**



నిన్నటి 'విద్య'తరువాయి...

- శాంతికాముక కార్యకలాపాల కోసం భారత్‌కు ఏ సంస్థ 38 మిలియన్ డాలర్ల (అత్యధిక మొత్తం) రుణాన్ని ఇచ్చింది? *– ఐక్యరాజ్య సమితి*
- గూగుల్, ఏ నగరంలో తొలి ఆఫ్రికా కృత్రిమ మేధ(ఏఐ) ప్రయోగశాలను ప్రారంభించింది? *– అక్రా, ఘనా*
- ఫోర్బ్స్ తొలిసారిగా నిర్వహించిన ప్రపంచ అత్యుత్తమ బ్యాంక్ సర్వే ప్రకారం భారత్‌లో వినియోగదారులచే నంబర్ 1 బ్యాంక్‌గా గుర్తింపు పొందిన బ్యాంక్? *– హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్*
- వ్యవసాయ, చిన్న, సన్న మధ్య తరహా పరిశ్రమలు, చిరు వ్యాపారాలను ప్రోత్సహించడానికి భారతీయ స్టేట్ బ్యాంక్ ఏ బ్యాంకింగ్ సంస్థతో తొలి 'కో– ఆరిజినేషన్ లోన్ అగ్రిమెంట్' ను కుదుర్చుకుంది? *– పైసాలో (PAISALO) డిజిటల్ లిమిటెడ్*
- బులియన్ రిఫైనర్ ఎంఎంటీసీ – పీఏఎంపీ ఇండియాతో భాగస్వామ్యం అనంతరం గూగుల్ పేతో దేన్ని కొనుగోలు చెయ్యొచ్చు? *– బంగారం*
- ఏ రంగం పునరుద్ధరణ కోసం టాటా ట్రస్ట్స్, మైక్రోసాఫ్ట్ ఇండియా మధ్య ఒప్పందం కుదిరింది? *– చేనేత సమూహాలు*
- భారత్‌లోనే తొలి ఫారిన్ ఇంటరాక్టివ్ బర్డ్ పార్క్‌ను ముంబైలో ప్రారంభించిన సంస్థ? *– ఎస్సెల్ వరల్డ్ లీజర్ ప్రై. లి.*
- దేశంలో అతిపెద్ద ఏటీఎం నెట్‌వర్క్‌తో కార్డ్ ఆధారిత కార్యకలాపాల కోసం ఈఎంవీ చిప్, పిన్‌లకు మారిన తొలి ప్రభుత్వ రంగ బ్యాంక్? *– కెనరా బ్యాంక్*
- ఏ దేశ టెలికాం శాటిలైట్ స్పేస్ ఎక్స్–ఫాల్కన్ హెవీ రాకెట్ తొలి కమర్షియల్ లాంచ్‌ను ప్రారంభించింది? *– సౌదీ అరేబియా*
- బ్లాక్‌హోల్ (కృష్ణబిలం) తొలి చిత్రాన్ని తీయడం కోసం ఖగోళశాస్త్రజ్ఞులు ఉపయోగించిన టెలిస్కోప్ పేరు? *– ఈవెంట్ హొరైజాన్ టెలిస్కోప్*
- 67 వేల సంవత్సరాల కిందట భూమిమీద నివసించిన 'హోమో లుజోనెన్సిస్'గా పేర్కొంటున్న జాతిని శాస్త్రవేత్తలు ఎక్కడ కనుగొన్నారు? *– ఫిలిప్పీన్స్*
- కాలిఫోర్నియాలో మొదటి టెస్ట్ ఫ్లైట్‌ను పూర్తి చేసుకున్న ప్రపంచపు అతిపెద్ద విమానం? *– స్ట్రాటోలాంచ్ రోక్*
- ప్రపంచంలోనే తొలి సాయుధ ఉభయచర తరంగ పడవ(డ్రోన్ బోట్) 'మెరైన్ లిజార్డ్'ను అభివృద్ధి చేసిన దేశం? *– చైనా*
- చైనాలోని సుజౌ జూ లో ఇటీవల మరణించిన అరుదైన ప్రపంచపు అతిపెద్ద సాఫ్ట్‌షెల్ తాబేలు(టర్టిల్) పేరు? *– యాంగ్‌ట్జీ*
- డిఫెన్స్ ఫైనాన్స్ సెక్రెటరీగా ఎవరు నియమితులయ్యారు? *– గార్గీ కౌల్*
- జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా నియమితులైన తొలి మహిళ? *– నజ్మా అక్తర్*
- పాలస్తీనా ప్రధానిగా ఇటీవల ప్రమాణస్వీకరం చేసినవారు? *– మొహమ్మద్ ఇష్తయే*
- అమెరికాకు చెందిన నేషనల్ జియోస్ఫెషియల్ అడ్వైజరీ కమిటీ (ఎన్‌జీఏసీ)లో నియమితులైన తొలి భారతీయుడు? *– సంజయ్ కుమార్*
- 2019 సంవత్సరానికి షార్ట్–హౌల్ రన్ విభాగంలో ఆసియాలోనే ఉత్తమ అథ్లెటిక్ కోచ్‌గా ప్రఖ్యాతిగాంచిన ఎనీ నురానీ ఏ దేశానికి చెందినవారు? *– ఇండోనేషియా*
- అంతర్జాతీయ హాకీ సమాఖ్య(ఎఫ్ఐహెచ్) హెల్త్ అండ్ సేఫ్టీ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన తొలి భారతీయుడు? *– డాక్టర్. బి.కె.నాయక్*
- బాక్సింగ్ ప్రపంచ కప్ 2019 ఎక్కడ జరిగింది? *– కలోన్, జర్మనీ*
- కలోన్ బాక్సింగ్ ప్రపంచ కప్ 2019లో 54 కిలోల విభాగంలో బంగారు పతక విజేత? *– మీనా కుమారీ మైస్నం*
- ద్వైపాక్షిక సంబంధాలను ప్రోత్సహించినందుకు గాను రష్యా అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోసల్' ఎవరికి లభించింది? *– నరేంద్ర మోదీ*
- ప్రతిష్టాత్మక సరస్వతీ సమ్మాన్ 2018 పురస్కారం పొందిన తెలుగు కవి కె. శివారెడ్డి– కవితా సంకలనం పేరు? *– పక్కకి ఒత్తిగిలితే*
- అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నోబుల్ అవార్డుతో ఎవరిని సత్కరించింది? *– సుధాంశు కుమార్*
- భారత్ యూకే మధ్య బీమా సంబంధాలను ప్రోత్సహించినందుకు గుర్తింపుగా 'ఫ్రీడం ఆఫ్ ది సిటీ ఆఫ్ లండన్' పురస్కారం ఎవరికి లభించింది? *– అలీస్ జి. వైద్యన్*
- నిర్భయ ఫండ్ కింద అమలుచేసిన 'అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్ – 112' పాన్–ఇండియా నెట్‌వర్క్‌లో లేని రాష్ట్రం? *– అరుణాచల్ ప్రదేశ్*
- ప్రపంచంలోనే సౌరశక్తితో పనిచేసే తొలి మెట్రోగా అవతరించిన మెట్రో రైల్ కార్పొరేషన్ ఏది? *– ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్*
- భారత రాజ్యాంగానికి 'సంవిధాన్ కావ్య' రచనతో కావ్యరూపమిచ్చిన ఎవరికి 'పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ అవార్డు' లభించింది *– సునీల్ కుమార్ గౌతమ్*
- బీజింగ్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఉత్తమ సినిమాటోగ్రఫీ అవార్డు దక్కించుకున్న మలయాళ చిత్రం? *– భయానకం(ఫియర్)*
- భారత వాయుసేన ఇటీవల ఎవరి పేరును 'వీరచక్ర' పతకానికి సిఫార్సు చేసింది? *– అభినందన్ వర్ధమాన్*
- నేవల్ కమాండర్ల సదస్సు తొలి ఎడిషన్ ఎక్కడ జరిగింది? *– న్యూఢిల్లీ*
- అబుదాబీ ఇంటర్నేషనల్ బుక్ ఫెయిర్ (ఏడీఐబీఎఫ్) 29వ ఎడిషన్‌లో ఆవిష్కరించిన జలియన్ వాలాబాగ్ మారణకాండపై రచించిన 'ఖూనీ బైసాకీ'కి ఆంగ్ల అనువాదం పేరు? *– 'ఇంక్డ్ ఇన్ బ్లడ్ అండ్ స్పిరిట్ ఆఫ్ ఫ్రీడం'*
- అరబ్ దేశాల్లో తొలిసారి జరగనున్న జీ 20 సదస్సు – 2020 15వ ఎడిషన్‌కు వేదిక కానున్న నగరం? *– రియాద్, సౌదీ అరేబియా*
- ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ– 2019లో భారత ర్యాంక్? *– 140*
- భారత యాత్రికుల హజ్ కోటాను సౌదీ అరేబియా ఎంతకు పెంచింది? *– రెండు లక్షలు*
- స్టార్టప్ బ్లింక్ విడుదల చేసిన 'స్టార్టప్ ఎకోసిస్టమ్ ర్యాంకింగ్ 2019'లో 2018కి గాను అగ్రస్థానం దక్కించుకున్న దేశం? *– అమెరికా*
- స్టార్టప్ బ్లింక్ విడుదల చేసిన 'స్టార్టప్ ఎకోసిస్టమ్ ర్యాంకింగ్ 2019'లో భారత్ ర్యాంక్? *– 17*
- ఎకానమిస్ట్ ఇంటలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) విడుదల చేసిన ఇండెక్స్ ఆఫ్ కేన్సర్ ప్రిపేర్డ్‌నెస్(ఐసీపీ) 2019 లో భారత్ ర్యాంక్? *– 19*
- లండన్ స్కూల్ ఆఫ్ ఎకానిమిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ (ఎల్ఎస్ఈ), ఏ నోబెల్ గ్రహీత గౌరవార్థం ఇనిక్వాలిటీ స్టడీస్‌లో చైర్‌ని(చైర్మన్ పదవి) సృష్టించింది? *– అమర్త్యసేన్*
- వ్యాధి నిర్మూలనకు ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన మలేరియా వాక్సిన్‌ను పరీక్షించిన దేశం? *– మలావీ*
- భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రామాయణ ఇతివృత్తం నేపథ్యంతో తపాలా బిళ్లను విడుదల చేసిన దేశం? *– ఇండోనేషియా*
- తీవ్రవాదాన్ని తుదముట్టించడానికి ఉమ్మడి సరిహద్దు 'రియాక్షన్ ఫోర్స్'ను ఏర్పాటు చేయడానికి సిద్ధమైన దేశాలు? *– ఇరాన్, పాకిస్తాన్*
- 12వ ఆస్తానా ఎకనమిక్ ఫోరం 2019లో పాల్గొననున్న జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ? *– జనరల్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్*
- వ్యవసాయం, రోడ్లకు సంబంధించి వివిధ పథకాల అమలు కోసం భారత్‌కు చెందిన ఎక్సిమ్ బ్యాంక్ నుంచి సుమారు 267 మిలియన్ డాలర్ల రుణాన్ని పొందిన దేశం? *– రువాండా*
- డిజిటల్ సంస్థలతో పాటు బహుళజాతి కంపెనీలపై సుంకాన్ని విధించే విధివిధానంలో మార్పులకు సిఫార్సు చేసిన శాఖ? *– ఆదాయపన్ను శాఖ*
- రూ. 1 లక్ష కోట్ల వార్షిక రెవెన్యూ మైలురాయిని దాటిన తొలి భారతీయ రిటైల్ కంపెనీ? *– రిలయన్స్ రిటైల్*
- వ్యాపారాలను సైబర్ దాడుల వల్ల ఆర్థిక, ప్రతిష్ట నష్టాల నుంచి రక్షించడానికి 'సైబర్ డిఫెన్స్ ఇన్సూరెన్స్'ను ప్రారంభించిన బీమా కంపెనీ? *– ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్*
- జలియన్ వాలాబాగ్ మారణకాండ గురించి తెలిపిన 100 ఏళ్ల పురాతన సాంప్రదాయ పంజాబీ పద్యం ఆంగ్ల అనువాదం ఉన్న పుస్తకం పేరేమిటి? *– ఖూనీ వైశాఖీ*
- భారతీయ రిజర్వ్ బ్యాంక్‌తో సంప్రదింపుల తర్వాత కేంద్ర ప్రభుత్వం ఏ ప్రభుత్వ రంగ బ్యాంక్ మూలధనాన్ని రూ. 8వేల కోట్లకు పెంచింది? *– అలహాబాద్ బ్యాంక్*
- భారత్‌లో 1.5 లక్షల తపాలా కార్యాలయాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఈ–పోస్టల్ నెట్‌వర్క్‌ను రూపొందించడానికి భారత తపాలా శాఖతో చేయికలిపిన సంస్థ? *– టీసీఎస్*
- హోల్‌సేల్ క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ కోసం ప్రారంభమైన భారత్ తొలి క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్ ప్లాట్‌ఫార్మ్ పేరు? *– బైయూకాయిన్*
- భారత ఆహార నియంత్రణ సంస్థ – ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఏ దేశం నుంచి పాలు, పాల ఉత్పత్తుల దిగుమతిని నిషేధించింది? *– చైనా*
- అమెరికాలోని వర్జీనియాలో సిగ్నస్‌ఎన్జీ11 ద్వారా ప్రయోగించిన తొలి నేపాల్ ఉపగ్రహం? *– నేపాలీశాట్–1*
- వర్జీనియా తూర్పు తీరంలో నాసాకు చెందిన వాలప్స్ ఫ్లైట్ ఫెసిలిటీ వద్ద మిడ్ అట్లాంటిక్ రీజనల్ స్పేస్‌పోర్ట్ నుంచి ఏ దేశానికి చెందిన 'రావణ–1' అనే ఉపగ్రహాన్ని ప్రయోగించారు? *– శ్రీలంక*
- బ్రెస్ట్, ఒవేరియన్ కేన్సర్లను పసిగట్టేందుకు ఏ సంస్థ పరిశోధనా బృందం నూతన విధానాన్ని కనుగొంది? *– ఐఐటీ రూర్కీ*
- పిగ్గీ వైట్సన్ రికార్డును అధిగమించి అత్యధికంగా 328 రోజుల స్పేస్‌ఫ్లైట్‌తో సరికొత్త రికార్డు నెలకొల్పిన నాసా మహిళా వ్యోమగామి? *– క్రిస్టీనా కోచ్*
- అంతర్జాతీయ కార్మిక సంఘం (ఐఎల్ఓ) నివేదిక – 'ది సేఫ్టీ అండ్ ది హెల్త్ ఎట్ ది హార్ట్ ఆఫ్ ది ఫ్యూచర్ ఆఫ్ వర్క్ బిల్డింగ్ ఆన్ 100 ఇయర్స్ ఆఫ్ ఎక్స్‌పీరియెన్స్'లో చేర్చిన భారత దుర్ఘటన? *– భోపాల్ విషవాయువు దుర్ఘటన*
- హెచ్ఐవీతో అభివృద్ధి చేసిన(జెనిటికల్లీ ఇంజనీయర్డ్) జీన్ థెరపీ ద్వారా నయం చేయగలిగే కంబైన్డ్ ఇమ్యూన్ డెఫీషియెన్సీ డిజార్డర్ పేరు? *– బబుల్ బాయ్*
- హార్స్‌ఫీల్డ్స్ బ్రాంజ్ కుకూ (చాల్సైట్స్ బసాలిస్) అనే తూర్పు ఆసియా పక్షి ఇటీవల భారత్‌లో ఎక్కడ కనిపించింది? *– అండమాన్, నికోబార్ దీవులు*
- ఇటీవల బద్దలైన మౌంట్ అగూంగ్ అగ్నిపర్వతం ఎక్కడ ఉంది? *– ఇండోనేషియా*
- యూకేలోని ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ (ఎఫ్ఆర్ఎస్)కి ఎంపికైన తొలి భారతీయ మహిళా శాస్త్రవేత్త? *– గగన్‌దీప్ కాంగ్*
- సిగ్నల్ అండ్ టెలికాం డిపార్ట్‌మెంట్, రైల్వే బోర్డు సభ్యునిగా ఎవరు నియమితులయ్యారు? *– ఎన్. కాశీనాథ్*
- ట్విట్టర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు? *– మనీష్ మహేశ్వరీ*
- 52వ కంట్రోలర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ (సీజీడీఏ)గా ఎవరు నియమితులయ్యారు? *– రాజేంద్ర కుమార్ నాయక్*
- లుధియానాలోని గురునానక్ స్టేడియంలో జరిగిన 6వ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేత? *– సర్వీసెస్ ఫుట్‌బాల్ జట్టు*
- ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ 2019లో అగ్రస్థానంలో నిలిచిన దేశం? *– నార్వే*
- తమ సభ్యులకు సైబర్ సెక్యూరిటీ సేవలు అందించడానికి నెట్‌వర్క్ ఇంటలిజెన్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్న స్టాక్ ఎక్స్ఛేంజ్? *– బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్*
- భారత్ – మయన్మార్ సమన్వయ పహారా (ఐఎంసీఓఆర్) 8వ ఎడిషన్ ఎక్కడ ప్రారంభమైంది? *– అండమాన్ – నికోబార్ కమాండ్, పోర్ట్‌బ్లెయిర్*
- భారత్ – మయన్మార్ సమన్వయ పహారా(ఐఎంసీఓఆర్) 8వ ఎడిషన్‌లో పాల్గొన్న భారత నౌక? *– ఐఎన్ఎస్ సరయు*
- న్యూఢిల్లీలో జరిగిన 7వ ఆర్థిక గణన(7వ ఈసీ)ను నిర్వహించిన మంత్రిత్వ శాఖ? *– స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ*
- ఎంసీఏ 21 పోర్టల్‌లో కృత్రిమ మేధ వ్యవస్థను ప్రవేశపెట్టనున్న మంత్రిత్వ శాఖ? *– కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ*
- ఒక్క ట్రిప్పు కూడా రద్దు కాకుండా లక్ష కిలోమీటర్ల ప్రయాణాన్ని పూర్తిచేసుకున్న భారతదేశపు అత్యంత వేగవంతమైన రైలు? *– వందే భారత్ ఎక్స్‌ప్రెస్*
- ఓవర్‌సీస్ మార్కెట్‌లో మసాలా బాండ్లను లిస్ట్‌చేసిన(విక్రయించిన) తొలి రాష్ట్రం? *– కేరళ*
- జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ( జీఎస్ఐ) నివేదిక ప్రకారం భారతదేశపు మొత్తం గ్రాఫైట్ నిల్వల్లో 35 శాతం నిల్వలు కలిగిన రాష్ట్రం? *– అరుణాచల్ ప్రదేశ్*
- ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో భారత తీర ప్రాంత గస్తీ నౌక(ఐసీజీఎస్)ను ఉపసంహరించారు. దాని పేరు? *– ఐసీజీఎస్ విగ్రహ*
- విపత్తు ఉపశమన, పునరుద్ధరణ అంతర్జాతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయమని ఐక్యరాజ్యసమితికి విన్నవించుకున్న భారత రాష్ట్రం? *– ఒడిశా*
- పెట్టుబడిదారులు, అసాధారణ వైద్యులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, కళాకారులకు శాశ్వత నివాసాన్ని మంజూరు చేసేందుకు శాశ్వత నివాస పథకాన్ని ప్రవేశపెట్టిన దేశం? *– యూఏఈ*
- టీఏపీఐ (తుర్క్‌మెనిస్తాన్–అఫ్ఘనిస్తాన్–పాకిస్తాన్–భారత్) గ్యాస్ పైప్‌లైన్ సమావేశం ఇటీవల ఎక్కడ జరిగింది? *– అష్గాబట్, తుర్క్‌మెనిస్తాన్*
- చట్టబద్ధమైన శాశ్వత నివాసం కోసం 'మెరిట్ బేస్డ్ ఇమ్మిగ్రేషన్ సిస్టమ్'ను ప్రవేశపెట్టిన దేశం? *– అమెరికా*
- జెరూసలేం చలన చిత్రోత్సవం 2020లో ఫోకస్(దృష్టి కేంద్రం) దేశంగా ఇజ్రాయిల్ ప్రతిపాదించిన దేశం? *– భారత్*
- తొలి దఫా ఎంఐ–24 అటాక్ హెలికాప్టర్లను భారత్ నుంచి అందుకున్న దేశం? *– అఫ్ఘనిస్తాన్*
- 'ది కాంప్రహెన్సివ్ న్యూక్లియార్ టెస్ట్ బ్యాన్ ట్రీటీ ఆర్గనైజేషన్' పరిశీలక దేశ హోదాతో పాటు అంతర్జాతీయ పర్యవేక్షక వ్యవస్థ (ఐఎంఎస్) డేటాను పొందే అవకాశం లభించిన దేశం? *– భారత్*
- స్వలింగ వివాహాన్ని చట్టబద్ధం చేసిన తొలి దేశం? *– తైవాన్*
- 'గ్లోబల్ డ్రగ్ సర్వే 2019' 8వ ఎడిషన్ ప్రకారం తమ మద్యపాన సేవనాన్ని తగ్గించుకునేందుకు సహాయాన్ని అర్థిస్తున్న దేశం? *– భారత్*

మిగతా రేపటి 'విద్య'లో... →